

తోలి పిలుపు

వి. పద్మశ్రీ

'డిటెక్టివ్ రంగాచారి' అన్న బోర్డు చూసి లోపలకి అడుగుపెట్టాడు గిరిధారి.

అసిస్టెంట్ శిరీష అతనికి ఎదురుగా వచ్చి, "ఏం కావాలి?" అని డిగింది.

"డిటెక్టివ్ రంగాచారి గారిని కలుసుకోవాలి!" చెప్పాడు గిరిధారి.

"రంగాచారిగారి బాధ్యత ప్రస్తుతం ఆయన కొడుకు చూసుకుంటున్నారు. ప్రభాకర్‌గారిని కలుస్తారా?" అడిగింది శిరీష.

"సరే!" అన్నాడు గిరిధారి, తన విజిటింగ్ కార్డు ఆమెకు ఇస్తూ.

"కొంచెం వెయిట్ చేయండి!" అక్కడ ఉన్న కుర్చీ చూపించి, లోపలకు వెళ్లింది శిరీష.

గ్లాస్ డోర్ తెరవగానే లోపల ఎయిర్ కండిషన్డ్ గది ఎంతో అందంగా, సింపుల్‌గా ఉంది. ఎదురుగా పెద్ద టేబుల్ ఉంది. టేబుల్ ఎదురుగా మూడు కుర్చీలు ఉన్నాయి. టేబుల్‌కి ముందు ఉన్న స్ప్రింగ్ ఛెయిర్‌లో ఒక అందమైన అమ్మాయి కూర్చుని సీరియస్‌గా రాసుకుంటోంది. ఆమె వెనక గల గోడకు ఉదయిస్తున్న సూర్యుని అద్భుతమైన పెయింటింగ్ ఉంది.

శిరీష లోపలకి వచ్చి, "మేడమ్!" అంటూ పిలిచింది.

రాసుకుంటున్న వినయ తలెత్తి చూసింది. నిశ్శబ్దంగా పని చేస్తున్న ఎయిర్ కండిషనర్

చల్లదనాన్ని గది నిండా పరుచుకుంటూ హాయినిస్తున్నట్లుగా, ఆమె ముఖంలోని ప్రశాంతత చూసేవాళ్లకి హాయి కలిగిస్తుంది.

శిరీష తన చేతిలోని విజిటింగ్ కార్డును వినయకు ఇచ్చింది. "ఈయన ప్రభాకర్‌గారిని కలుసుకునేందుకు వచ్చారు!" అంది.

వినయ ఆ కార్డును తీసుకుని చదివి, "రమ్మను!" అంది. శిరీష బయటికి వెళ్లి, "ప్రభాకర్‌గారి పి.ఏ. వినయ ఉన్నారు. ఆమెకు మీ కేసు గురించి చెప్పండి. కొద్దిసేపట్లోనే ప్రభాకర్ వస్తారు!" అంది గిరిధారితో.

"అలాగే!" అంటూ గిరిధారి గ్లాసు డోర్ తెరుచుకుని లోపలకెళ్లాడు. వినయను చూస్తూనే విష్ చేశాడు. వినయ కూడా బదులుగా విష్ చేసి, "కూర్చోండి!" అంది తన టేబుల్ ఎదురుగా గల కుర్చీ చూపిస్తూ. గిరిధారి కూర్చున్నాడు.

అసిస్టెంట్ శిరీష తన నోట్‌బుక్ తీసుకుని వచ్చి, అక్కడే ఇంకొక కుర్చీలో కూర్చుంది, విషయాలు నోట్ చేసుకునేందుకు సిద్ధంగా.

"ప్రభాకర్‌గారు ఎప్పుడు వస్తారు?" అడిగాడు గిరిధారి.

"ఇప్పుడే వచ్చేస్తారు. ఈలోగా మీరు మీ సమస్యేమిటో చెప్పండి!" అంది వినయ.

"మీరు స్టూడెంట్‌లా ఉన్నారు ..." 'మీకేం అర్థమవుతుంది?' అన్నట్లుగా అడిగాడు గిరిధారి.

"పరవాలేదు. మీరు నాకు చెప్పవచ్చు!" అంది వినయ.

అప్పటికీ గిరిధారి నమ్మకం కుదరనట్లుగా చూస్తూ, "మీరేం చదివారు?" అన్నాడు.

వినయ చిన్నగా నవ్వుతూ, "రిగిధారిగారూ! మీకు పళ్లకు సంబంధించిన బిజినెస్ ఉంది. మీరు ఎక్స్‌పోర్ట్ చేస్తున్న పళ్లుఎంత జాగ్రత్త తీసుకుని పాక్ చేసి పంపిస్తున్నా వాటిలో కొన్ని పండులో పాడైపోవడమో, లేదా మీ కంపెనీ వాళ్లు పాక్ చేసిన పాకెట్స్ కొన్ని మాయమై ఇంకెవరివో కలవడమో జరుగుతోంది. మీ దగ్గర పని చేసే వాళ్లంతా చాలా నమ్మకస్తులు. మీకు ఎవరిమీదా అనుమానం లేదు. నమ్మకం ఆధారంగా మీ కంపెనీ ఎంతో కాలం నుండీ మూడు పువ్వులూ ఆరు కాయలుగా నడుస్తోంది. ఈమధ్య కొన్ని నెలల నుండే ఇలా జరుగుతోంది. రైట్?" ఆయన చెప్పవలసిన మాటలను వినయ చెప్పేసింది.

గిరిధారి ఆశ్చర్యంగా చూశాడు. "మీకెలా తెలుసు?" అన్నాడు.

వినయ ఆయన ఇచ్చిన విజిటింగ్ కార్డును చూపిస్తూ, "ఇదిగో, దీనిమీద మీ పేరూ, పక్కనే మానేజింగ్ డైరెక్టర్, అజంతా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అని రాసి ఉంది!" అంది.

గిరిధారి ఇంకా ఆశ్చర్యంగానే చూస్తూ, "ఇది ఒప్పుకుంటాను. కానీ నా సమస్య మీకెలా తెలిసింది?"

"మా వృత్తే అది. పళ్ల వ్యాపారంలో సామాన్యంగా ఇటువంటి సమస్యలే ఉంటాయి!" అంది.

అప్పటికి కొంచెం తేరుకున్న గిరిధారి "మీరేం చదివారు?" అన్నాడు.

వినయ తన చురుకైన కళ్లతో ఆయన ముఖంలోకి చూస్తూ, "మీరు మీ నాన్నగారి నుండి ఈ బిజినెస్ తీసుకుని నడుపుతున్నారు. బహుశా మీరు పదవ తరగతికి మించి చదివి ఉండరు. మీకు చదువు మీద పెద్దగా శ్రద్ధ లేదని గమనించి, మీ నాన్నగారు మిమ్మల్ని బిజినెస్‌లోకి దింపారు!" అంది.

గిరిధారి మళ్లీ ఆశ్చర్యపోతూ, "అరె! మీకెలా తెలుసు?" అన్నాడు.

వినయ అతని విజిటింగ్ కార్డు చూపిస్తూ, "మీ పేరు పక్కన ఏ డిగ్రీ లేదు!" అంది. "మీ ఫ్రూట్స్ కంపెనీ మంచి పేరున్న చాలా పాత కంపెనీ. మీ వయసు నలభై, నలభై అయిదుకి మధ్యలో ఉండవచ్చు. ఇంకొక విషయం ఏమిటంటే, మీ బిజినెస్ పీపుల్ త్వరగా ఎవరినీ నమ్మరు. ఒక్కసారి నమ్మారంటే, త్వరగా అనుమానించరు. మీరు ఎంతవరకూ నన్ను నమ్మాలో అర్థం కాక ఇబ్బంది పడుతున్నారు!". అంది వినయ.

గిరిధారి మాట్లాడలేదు. దిమ్మదిరిగిపోయినట్లుగా చూస్తూ ఉండిపోయాడు.

"మీ కార్డు చూస్తూ ఇంకా చాలా విషయాలు చెప్పగలను నేను!" వినయ కార్డుని అతని ముందుకు జరుపుతూ అంది - "గిరిధారి, మానేజింగ్ డైరెక్టర్, అజంతా ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్. దీని శాఖలు అమలాపురం, విజయవాడ - ఇవి రెండు మాత్రమే చిన్న ఊళ్లు. అంటే మీ బిజినెస్ మెయిన్‌గా ఆంధ్రాలోనే మొదలువుతంది. అమలాపురంలో మీకు చాలా పళ్ల తోటలు ఉండాలి. అక్కడనుండి సేకరించిన పళ్ల పెట్టెలన్నీ విజయవాడ నుండి ట్రక్కులలో మిగతా నగరాలకు వెళ్తాయి. నేను చెప్పినదే కరెక్ట్ అయితే గనుక మీ పళ్ల పెట్టెల మార్పిడి కూడా అమలాపురంలోనే జరగాలి. కానీ అసలు సమస్య ఏమిటో మీరు మీ నోటితోనే చెప్పాలి నాకు!" అంది వినయ.

"బాబోయ్!" అదిరిపోయిన గిరిధారి, "కొంచెం మంచినీళ్లు ఇవ్వగలరా?" అన్నాడు.

అక్కడే కూర్చున్న శిరీష లేచి వెళ్లి ఒక గ్లాసుతో మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది. అతను నీళ్లు తాగి, జేబులోనుండి రుమాలు తీసి, కళ్లజోడు తీసి, ముఖం తుడుచుకుని కళ్లజోడు యథాప్రకారం

అలా అందిట!

ఎవరు? శిల్పాశెట్టి. ఇటీవల చాలా ఆనందంగా కనబడుతూంది. ఇంత అందంగా, సంతోషంగా ఇంతకు ముందెప్పుడూ కనబడలేదుకూడా! ఎప్పుడూ టైట్స్, టీ షర్ట్స్ వేసుకునే శిల్ప, సంప్రదాయవస్త్రాల్లో కూడా బాగుంటుంది. ఈ మధ్య ఓ స్టూడియోలో షూటింగు సందర్భంగా చక్కని సల్వార్ సూట్‌లో కనబడింది. 'జాన్‌వర్' అనే ఆ చిత్రంలో శిల్ప బాయ్ ఫ్రెండ్ అక్షయ్‌కుమార్‌తో కలిసి నటించడమే ఆమె ఆనందానికి కారణమా? ఆ మాటే ఆమెను "అక్కీతో కలిసి నటిస్తున్నావు కదా, నీకెలా అనిపిస్తోంది?" అనడిగితే, "అసలు మీరందరూ అతనికి సంబంధించని ప్రశ్నలు అడగలేరా?" అని ఎదురు ప్రశ్న వేసింది. సరే అడగం, సెట్లల్లోనూ, బయటా కూడా నీ బాయ్ ఫ్రెండ్ అక్కీతోనే కలిసుంటున్నావనుకుంటాము. సరేనా?

ఎం.ఏ.

సెభాష్ చంద్రచూడా!

'తేరే మేరే సప్నే, మాచిస్' చిత్రాల్లో తన నటనాపటిమను ప్రదర్శించాడు చంద్రచూడ్ సింగ్. ఇటీవల విడుదలైన అతని 'దాగ్ దఫైర్' అనే చిత్రం ప్రజాదరణ పొందింది. ఆశ్చర్యమేమిటంటే ఈ చిత్రంలో చంద్రచూడ్ డాన్సు చేయటం. ఎమోషనల్ దృశ్యాల్లో ఎలాగైతే నటనను ప్రదర్శించాడో, అదే తీరుగా పాటలకు డాన్సులూ చేశాడు. అతని పాదాల కదలికలు చూడాలంటే ప్రేక్షకులందరూ చంద్రచూడ్‌సింగ్ రాబోయే చిత్రం 'సిల్సిలా హై ప్యార్ కా' కోసం ఎదురుచూడాల్సిందే. అరమోడ్పు కళ్లతో కనబడే సింగ్ ఇంతిలా డాన్సులాడగలడా అని! పైగా ఎవరితో? 'టెరిఫిక్ డాన్సర్' అని పేరుపడ్డ లోలో-కరిష్మాకపూర్‌తో! ఆమె 'సిల్సిలా హై ప్యార్ కా' లో హీరోయిన్. భలే జంట! కళ్ల విందేగా!

ఎం.ఏ.



పెట్టుకుని రుమాలు మళ్లీ జేబులో పెట్టుకున్నాడు.

"టీ తాగుతారా?" అడిగింది వినయ.

"నేను టీ మాత్రమే తాగుతాను, కాఫీ తాగను!" అన్నాడు గిరిధారి నవ్వుతూ.

"అంతే కాదు, ఫ్రూట్ జ్యూస్ అసలు ముట్టనే ముట్టరు!" అంది వినయ చిన్నగా నవ్వుతూ.

గిరిధారి మళ్లీ అదిరిపోయినట్లు చూశాడు. "మీ కెలా తెలుసు?" అన్నాడు.

"అదేమీ గొప్ప విషయం కాదు. ఇంటినిండా పళ్లు ఉంటే ఒక్క పండు కూడా తినం! వెగటు పుడుతుంది" అంది వినయ.

శిరీష లేచి వెళ్లి పక్కనే ఉన్న టీ దుకాణంలో టీ ఆర్డరు ఇచ్చి వచ్చింది. ఆమె వెనకే ట పట్టుకువచ్చాడు కుర్రాడు.

టీ తాగుతూ తన సమస్యను వివరించసాగాడు గిరిధారి. "మీరు చెప్పిందంతా కరెక్టే! అమలాపురంలో మాకు వంద ఎకరాల పళ్ల తోటలున్నాయి. మా నాన్నగారికి వాళ్ల నాన్నగారినుండి ముట్టిన ఆస్తి ఇది. వారసత్వంగా నాకు వచ్చింది. చదువు అబ్బకపోవడంతో మా నాన్నగారు నా చదువుకు సున్నా చుట్టించి, తనతో ఉంచుకుని బిజినెస్‌లోని అన్ని మెలకువలూ నేర్పించారు. మా పనివాళ్లంతా పాతవాళ్లే. మా నాన్నగారి తరం నుండీ పనిచేసే వాళ్ల పిల్లలనే నేనూ తీసుకున్నాను. అందుకని అనుమానించదగినవారంటూ ఎవరూ లేరు. సరిగ్గా మూడు నెలలనుండే ఇలా జరుగుతోంది. మా మిగతా శాఖల నుండి ఫిర్యాదులు అందడం మొదలైంది. ఇక్కడ మేము మంచి పళ్లే పాక్ చేయించి పంపిస్తున్నాం. అక్కడికి చేరేసరికి పెట్టెల మార్పిడి జరుగుతోందనే అనుమానం వస్తోంది. ఎవరు ఎక్కడ ఎలా చేస్తున్నారో అర్థం కావడంలేదు!" చెప్పడం అయిపోవడంతో ఆపాడు గిరిధారి.

"మీ కుటుంబంలో ఎవరెవరు ఉంటారు?" అడిగింది వినయ.

"నేనూ, భార్యా, మా ఇద్దరు పిల్లలు, మా అమ్మ!" చెప్పాడు గిరిధారి.

"మీకు అన్నదమ్ములు ఉన్నారా?" అడిగింది మళ్లీ.

"ఒక తమ్ముడున్నాడు. వాడు చాలా అమాయకుడు. పెద్దగా బిజినెస్ తెలియదు కూడా. వాడి కుటుంబాన్ని కూడా నేనే పోషిస్తున్నాను" చెప్పాడు.

"అంటే జాయింట్ బిజినెస్సా?" అడిగింది.

గిరిధారి కొంచెం ఇబ్బందిగా కదిలి, "తోటలు ఇద్దరి పేరుమీదా ఉన్నాయి. బిజినెస్ మాత్రం నాదే!" అన్నాడు.

"మీ పళ్ల తోటల్లో ఎంతమంది పనిచేస్తారు?" అడిగింది.

"వందమందికి పైనే!" చెప్పాడతను.

"కచ్చితంగా సంఖ్య తెలియదా?" అడిగింది.

"అది... అది మా తమ్ముడు చూసుకుంటాడు!" గిరిధారి తడుముకుంటూ అన్నాడు.

"ఎన్నిరకాల పండ్లు ఎక్స్‌పోర్ట్ చేస్తారు మీరు?'

"సీజన్‌నిబట్టి ఉంటుంది. ఆయా సీజన్లలో దొరికే అన్ని పండ్లూ ఎక్స్‌పోర్ట్ చేస్తాం!"

"ప్రస్తుతం ఎన్ని రకాలు చేస్తున్నారు?"

"ప్రస్తుతం... ఇది ఎండ కాలం కదా! మామిడి పండ్లు మెయిన్‌గా ఉంటాయి!" చెప్పాడు గిరిధారి.

"ముంజలు కూడా చేస్తారా?" అడిగింది వినయ.

"ఆఁ, చేస్తాం!" కొంచెం తడుముకుంటూ చెప్పాడు.

"ఎలా చేస్తారు? ముంజలను అలాగే తాటికాయల్లో ఉంచా, లేక విడిగా ముంజలను తీసి చేస్తారా?"

కొంచెం ఆలోచించి, "ముంజలు విడిగా తీస్తాం!" చెప్పాడు గిరిధారి.

"ఇప్పుడు ఏ పండ్ల గురించి ఫిర్యాదువస్తోంది మీకు?" అడిగింది వినయ.

"మామిడిపండ్ల గురించి!" చెప్పాడు.

"ముంజల గురించి కాదా?" అడిగింది.

"కాదు!' చెప్పాడు.

"మామిడి పండ్లు ఎటువంటివి పాక్ చేస్తారు?"

"గట్టిగా ఉన్నవే గడ్డి పెట్టిన బుట్టల్లో పాక్ చేస్తాం!" చెప్పాడు.

"మీ అన్నయ్య... సారీ... మీ తమ్ముడి పేరేమిటన్నారు?" అడిగింది వినయ.

"గిరిధారి... సారీ... చక్రధారి!" అతను కూడా తడుముకుంటూనే చెప్పాడు.

"చక్రధారిగారూ! మీరు నిజం చెప్పడంలేదు. మీ అన్నయ్య పేరు గిరిధారి. ఈ విజిటింగ్ కార్డు మీది కాదు. మీ అన్నయ్యది!" చెప్పింది వినయ.

గిరిధారి అదిరిపడ్డట్లుగా చూశాడు. కాస్సేపటి వరకూ ఏమీ మాట్లాడలేదు. నిశ్శబ్దంగా తల వంచుకుని ఉండిపోయాడు. కాసేపటికి తల పైకెత్తి "కొంచెం..." అనబోతూ ఉండగా, "మంచినీళ్లు కావాలా?" అడిగింది వినయ.

అతను అవునన్నట్లుగా తల ఊపాడు. శిరీష వెళ్లి మంచినీళ్లు తెచ్చి ఇచ్చింది. అతను తాగి, మళ్లీ రుమాలు తీసి ముఖం తుడుచుకున్నాడు. రుమాలు జేబులో పెట్టుకుంటూ "ఎలా తెలిసింది?" అన్నాడు నీరసించిన గొంతుతో.

"మీరే చెప్పారు మీ తమ్ముడు అమాయకుడు, బిజినెస్ గురించి ఏమీ తెలియదు. ముంజలు బయటికి ఎక్స్‌పోర్ట్ చేస్తామంటున్నారు విడిగా తీసి. ముంజలు ఒక్కరోజుకంటే నిలవ ఉండవు. పాడైపోతాయి. అలా తెలిసిపోయింది మీరు నిజం చెప్పడంలేదని!" చెప్పింది వినయ అతని ముఖంలోకి చూస్తూ.

అతను పట్టుబడిపోయినట్లుగా చూస్తూ, "మీరు సరిగ్గానే కనుక్కున్నారు. అసలు నా సమస్య ఇది కాదు..." అతను చెప్పబోతూండగా, "తెలుసు. మీకు మీ అన్నయ్యమీద అనుమానం. వస్తున్న

రాబడిలో మీ వాటా మీకు ఇవ్వకుండా మోసం చేస్తున్నాడు మీ ఉద్దేశం ప్రకారం. కదూ?" వినయ అడిగింది.

"మీతో మాట్లాడటం చాలా కష్టంలా ఉంది. ఆవలిస్తే చాలు, పేగులు లెక్కపెట్టేలా ఉన్నారు!" మొదటిసారిగా చక్రధారి నవ్వుతూ అన్నాడు.

ఇంతలోనే ఎదురుగా గ్లాస్ డోర్ తెరుచుకుని ప్రభాకర్ లోపలికి వచ్చాడు. నవ్వుతున్న చక్రధారి ప్రభాకర్‌ని ఆశ్చర్యంగా చూస్తూ ఉండిపోయాడు.

ప్రభాకర్ వస్తూనే, "ఏం వినయా, కొత్త కేసా?" అంటూనే ఫోన్ దగ్గరకు వెళ్లి డయల్ చేయసాగాడు. టేబుల్ అంచుమీద సుకుమారంగా ఆనుకుని, హుందాగా కనిపిస్తున్న అతడిని చూస్తూ, "మావారు!" చెప్పింది వినయ చక్రధారితో.

"ఇతన్ని నేను ఎక్కడో చూశాను!" అన్నాడు చక్రధారి షాక్‌లోనుండి తేరుకుంటూ,

"ఎక్కడ? ఏ హోటల్‌లో అయినా చూసి ఉంటారు!" అంది వినయ.

"కాదు!" చక్రధారి తీవ్రంగా ఆలోచిస్తూ ఉండిపోయాడు.

ప్రభాకర్ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. అతని గొంతు తియ్యగా, అద్భుతంగా ఉంది. అతను మాట్లాడుతున్నంతసేపూ చక్రధారి అతని మాటలను గురించే ఆలోచించసాగాడు. గొంతు కూడా చాలా తెలిసిన గొంతులా ఉంది. ఎవరితను? సన్నగా, పొడుగ్గా కళ్ల జోడు పెట్టుకుని ఉన్నాడు. కళ్లజోడులో నుండి అతని అందమైన చురుకైన కళ్లు నవ్వుతూ, స్నేహపూర్వకంగా చూస్తున్నట్లుగా ఉన్నాయి. అతని క్రాఫ్ ఎంతో అందంగా ఉంది. బ్లాక్ పాంటులో నీలిరంగు ఫుల్‌హేండ్స్ షర్టు టక్‌చేశాడు. అతనిలో ఏదో గొప్ప స్టయిల్ ఉంది. అతని ముఖంలో ఏదో అయస్కాంతంలాంటి ఆకర్షణ ఉంది. ఎవరితను? ఎక్కడ చూశాడు ఇతన్ని? ఎంత ఆలోచించినా చక్రధారికి అంతు చిక్కలేదు.

ఇంతలో ఫోన్ పెట్టేసిన ప్రభాకర్ "ఏమిటీ సమస్య?" అన్నాడు.

వినయ కుర్చీలోనుండి లేచి, పక్క కుర్చీలోకి జరుగుతూ, "అన్నదమ్ముల సమస్యలు. మామూలే! అన్నమీద అనుమానం!" అంది.

ప్రభాకర్ వచ్చి వినయ ఖాళీ చేసిన కుర్చీలో కూర్చున్నాడు. వినయ చక్రధారి ఇచ్చిన విజిటింగ్ కార్డు చూపించి, అంతా చెప్పింది. "ఈ కార్డు వీళ్ల అన్నయ్యది!" చెప్పింది చివరికి.

"మీకు బిజినెస్ చేయడం చేతకాదు. మీ అన్నయ్య బిజినెస్ చేస్తూ, మీకు రాబడిలో సగం డబ్బు ఇస్తున్నాడు. అయితే ఆ రాబడి గురించే మీకు అనుమానం. కదూ?" అడిగాడు ప్రభాకర్.

"అవును. పది రూపాయల రాబడి ఉంటే, నాకు రెండు రూపాయల రాబడి చూపించి రూపాయి ఇస్తున్నాడని నా అనుమానం!" చక్రధారి అసలు విషయం చెప్పేశాడు.

"అంటే ఎనిమిది రూపాయలు తినేస్తున్నాడు మీ అన్నయ్య-మీ లెక్క ప్రకారం!" అన్నాడు ప్రభాకర్.

అవునన్నట్లుగా తల ఊపాడు చక్రధారి.

"అనుమానం ఎలా వచ్చింది? మీ ఆవిడ చెప్పిందా?" అడిగాడు ప్రభాకర్.

"అవును!" చెప్పాడు గిరిధారి.

"అంతకు ముందు మీకు అనుమానం లేదు కదూ?" అడిగాడు ప్రభాకర్.

"లేదు!" చెప్పాడు చక్రధారి.

"ఏం చెప్పింది మీ ఆవిడ?" ప్రభాకర్ అడిగాడు.

"మా అన్నయ్య డబ్బు కాజేస్తున్నాడని చెప్పింది. మా వదిన, పిల్లలూ చాలా ఖరీదైన నగలూ, బట్టలూ ధరిస్తున్నారు. ఈమధ్యనే స్థలం కొని ఫాక్టరీ కట్టించాం. ఫాక్టరీ కట్టిన స్థలం వాడిదే! సరికొత్త మిషన్లు ఫారెన్ నుండి తెప్పించాడు. అవన్నీ వాడి పేరుమీదనే ఉన్నాయి. అజంతా ఫ్రూట్ డ్రింక్స్ తయారు చేయడం మొదలుపెట్టాం!" చెప్పాడు చక్రధారి చిన్నబోయిన ముఖంతో.

"ఆ డ్రింక్స్‌లో మీరు పార్టనర్ కాదా?" అన్నాడు ప్రభాకర్.

"పార్టనర్‌నే! కానీ చాలా తక్కువ మొత్తం ఇస్తాడు నాకు. ఈమధ్య మా అన్నయ్య కొడుకు బిజినెస్‌లో కల్పించుకోవడం మొదలుపెట్టాడు. దానితో నా పని మరీ ఘోరం అయిపోయంది!" చెప్పాడు చక్రధారి దాదాపు ఏడుస్తున్నట్లుగా.

ప్రభాకర్ అతని ముఖంలోకి చూస్తూండిపోయాడు. "మొత్తం ఎన్ని ఎకరాల తోటలు మీవి?" అడిగాడు.

"వంద ఎకరాలు" చెప్పాడు చక్రధారి.

"అంటే మీ వాటాకింద యాభై ఎకరాల తోటల పండ్లు ఉండాలి. అవునా?" అడిగాడు.

"అవును!" చెప్పాడు.

"మీ నాన్నగారి విల్లు ప్రకారం మీ వాటాకింద వచ్చిన తోటలు ఎన్ని? యాభయ్యేనా?" అడిగాడు ప్రభాకర్.

ఒక్క క్షణం నిశ్శబ్దంగా ఉండిపోయిన చక్రధారి కాసేపటికి అన్నాడు "మా నాన్నగారి

'కసి'గల నటుడు ఖాన్

"నాలుగేళ్ల క్రితం షారూఖ్ ఖాన్‌ను మొట్టమొదటిసారిగా చూశాను. హాలీవుడ్ చిత్రం 'రెబెకా'ను హిందీలో తీయాలని నా మిత్రుడు శుపేందర్‌సింగ్ అనుకున్నాడు. అప్పుడు షారూఖ్ ఖాన్ 'డర్' చిత్రానికి డబ్బింగ్ చెబుతున్నాడు. స్క్రిప్టు విని నచ్చిందని అన్నాడు. ఏవో కారణాలవల్ల ఆ చిత్రం ఆగిపోయింది కాని, రెబెకా పేరు నచ్చి షారూఖ్ తన కుక్కకోదానికి ఆ పేరుపెట్టాడు. రెండోసారి ఆదిత్య చోప్రా ఇంట్లో కలిశాను. ఆ ఇంటి వెనకున్న ఖాళీస్థలంలో క్రికెట్, హాకీ, సాకర్ ఆడేవాళ్లం. షారూఖ్ బాగా ఆడేవాడు, ఓడినా ఏమనేవాడు కాదు. మూడోసారి మన్సూర్‌ఖాన్ చిత్రం 'జోష్' సెట్లమీద కలిశాను. అతనున్న చోట వాతావరణం చాలా బాగుంటుంది. తను పెద్దనటుడన్న గొప్పను ప్రదర్శించకుండా అందరితో కలిసిపోతాడు. చిత్రాల్లో ఎలా మనసుపెట్టి నటిస్తాడో, జీవితంలోనూ మిత్రులతో అలాగే వుంటాడు. అలసటనేదే లేకుండా, కనబడనీయకుండా, కసిగా నటిస్తాడు. తన అభిప్రాయాలు దర్శకులకు సూచిస్తాడు. వాటిని వారు పాటిస్తే సంతోషిస్తాడు. లేదా మౌనం వహిస్తాడు. తినేందుకు వ్యవధి లేకున్నాకూడా అలాగే పని చేస్తాడు" అంటున్నాడు చంద్రచూడ్‌సింగ్. ఇంతిలా పొగిడేస్తున్నాడేంటి సంగతి?

ఎం.ఏ.

హయాంలో యాభై ఎకరాలు ఉండేవి. వాటిని మేము వంద ఎకరాలు చేశాం."

"మేము అంటే... మీరూ, మీ అన్నయ్యా?" అడిగాడు ప్రభాకర్.

"అవును!" అన్నాడు చక్రధారి.

"మీకు ఇంకా ఏమేమి ఆస్తులున్నాయి? ఇళ్లు, స్థలాలూ వగైరా..."

"ఇల్లు ఉంది. స్థలాలు ఉన్నాయి కానీ, అవన్నీ మా అన్నయ్య పేరుమీదే ఉన్నాయి!" చెప్పాడు చక్రధారి.

"ఇల్లు మీ సొంత సంపాదనా, మీ నాన్నగారు ఇచ్చినదా?" అడిగాడు ప్రభాకర్.

"స్వంత సంపాదనే!" చెప్పాడు.

"మీ అన్నయ్య ఆస్తుల గురించి చెప్పండి."

"మా అన్నయ్యకు ఒక ఇల్లు, ఐదు స్థలాలు ఉన్నాయి.

"ఐదు స్థలాలు! వాటిని ఏం చేశాడు మీ అన్నయ్య?" అడిగాడు ప్రభాకర్.

"అయిదూ ఒకేచోట ఉన్నాయి. అయిదూ కలిపిన స్థలంలో ఫాక్టరీ కట్టాం!" చెప్పాడు చక్రధారి.

"ఫాక్టరీ ఇద్దరి పేరుమీదా ఉందా?" అడిగాడు.

"ఐదుగురి పేరుమీద ఉంది!" చెప్పాడు చక్రధారి.

"ఐదుగురెవరు?"

"మా అన్నయ్య, వదిన, నేనూ, మా ఆవిడ..." మధ్యలో ఆగిపోయాడు.

"నలుగురే అయ్యారు!" అన్నాడు ప్రభాకర్.

"మా అన్న కొడుకు ఐదవవాడు."

"మీకు పిల్లలు లేరా?" అడిగాడు ప్రభాకర్.

"ఉన్నారు. ఇద్దరు. చిన్నవాళ్లు!" చెప్పాడు.

"సమస్య ఈ ఐదవ వాడితో మొదలైంది కదూ?" అడిగాడు ప్రభాకర్.

"ఐదవవాడేమిటి?" అయోమయంగా చూశాడు చక్రధారి.

"మీ అన్నయ్య కొడుకు!" చెప్పాడు ప్రభాకర్ చిన్నగా నవ్వుతూ. అతని పెదవులు చాలా చిన్నగా విచ్చుకున్నాయి. కానీ చక్కగా నవ్వుతున్నట్లుగా ఉన్నాయి.

"మిమ్మల్ని నేనెక్కడో చూశాను!" చక్రధారి అన్నాడు.

"ఈ మధ్య మీ అన్నయ్య ఎక్కువ విశ్రాంతి తీసుకుంటూ, బిజినెస్‌ని తన కొడుక్కి అప్పజెప్పాడు! అతని బిజినెస్‌ని తన చేతుల్లోకి తీసుకుని ఫ్రూట్స్ ఎక్స్‌పోర్ట్ తగ్గించి ఫ్రూట్ జ్యూస్ తయారుచేయడం మొదలుపెట్టాడు కదూ?" అడిగాడు ప్రభాకర్.

"అవును!" చెప్పాడు చక్రధారి.

"ఎందుకని? ఫ్రూట్స్ మెత్తబడిపోతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. అందుకని కదూ?" ప్రభాకర్ మళ్లీ అడిగాడు.

చక్రధారి బుర్ర గోక్కుంటూ "అవును!" అన్నాడు ఏమనాలో తోచక.

"అదివరకు పళ్లు నూరు ఎకరాలకూ 'ఇన్ని' కాసేవని లెక్క తెలిసేది. అందుమూలాన మీకు వచ్చే రాబడిమీదా, మీ చేతికి ఇచ్చే వాటామీదా అనుమానం ఉండేది కాదు. కానీ ఈ మధ్య జ్యూసెస్ తయారుచేయడంతో అధికారం మీ అన్నకొడుకు చేతిలో ఉండడంతో, మీకు వచ్చే రాబడి మీద అనుమానం మొదలైంది కదూ?"

"అవును!" అన్నాడు చక్రధారి.

"ఇది పెద్ద సమస్య కాదు. చాలా సింపుల్‌గా పరిష్కరించవచ్చు దీన్ని!" చెప్పాడు ప్రభాకర్.

"ఎలా?" ఆత్రంగా అడిగాడు చక్రధారి.

"మీకు బిజినెస్ గురించి ఏమీ తెలియదు. అందుకని అవన్నీ మీరు పట్టించుకోరు! మీకు 'ఒకటీ... రెండూ...' అంటూ లెక్కపెట్టడం వచ్చా?' ' ప్రభాకర్ అడిగాడు.

"మరీ అన్యాయంగా అడుగుతున్నారు!" ముఖం చిన్నబుచ్చుకున్నాడు చక్రధారి.

"ఒక పెట్టెలో ఎన్ని జ్యూస్ సీసాలు పెడుతున్నారో లెక్కపెట్టండి. అలాంటివి రోజుకి ఎన్ని పెట్టెలు ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారో రాసుకోండి. ఒక పెట్టెలో పది జ్యూస్ సీసాలు ఉంటే, మొత్తం పది పెట్టెలు ఒక రోజున ఎక్స్‌పోర్ట్ చేస్తే ... వంద జ్యూస్ సీసాలు రోజుకి ఎక్స్‌పోర్ట్ చేస్తున్నారన్నమాట. ఒక సీసా జ్యూస్ తయారయ్యేందుకు మీకు అయ్యే ఖర్చు, మీరు ఒక సీసా అమ్మే ధరా తెలుసుకోండి. ఒక సీసా మీరు ఐదు రూపాయలకు అమ్ముతూ ఉంటే... రోజుకి ఐదువందలు రాబడి ఉందన్నమాట! మీరు కూడా ఫాక్టరీలోనే ఉండండి మీ అన్నకొడుకుతోపాటే. వీలైతే మీ ఆవిడ తెలివైన ఆవిడ అయితే, ఆమెను కూడా తీసుకువెళ్లండి. ఇద్దరూ కలిసి రోజూ ఈ లెక్కలు కట్టి, ఒక నోట్‌బుక్‌లో రాసుకుంటూ ఉండండి. మీరు కూడా గమనిస్తున్నారని తెలిస్తే, మీ అన్నయ్య కొడుకు త్వరగా మిమ్మల్ని మోసం చేసేందుకు ధైర్యం చెయ్యడు. మీరు ఫ్యాక్టరీ ముఖం కూడా చూడకుండా ఇంట్లో కూర్చుని, మీ ఆవిడ చెప్పిన మాటలు విని, మీ అన్నయ్యను అనుమానించడం

అక్క వెంటే చెల్లెలూను!

సరికొత్త చిత్రం ఓటి విడుదల కానుంది. దానిపేరు 'ప్యార్ మేఁ కభీ కభీ.' దీనికి విపరీతమైన ప్రచారం జరుగుతూంది. ఇందులో హీరోయిన్ కొత్త నటీ, ట్వింకిల్ ఖన్నా చెల్లెలూ, రాజేష్ ఖన్నా-డింపుల్‌ల రెండో కుమార్తే అయిన రింకీ ఖన్నా. హీరో డీనోమోరియా. అక్కచెల్లెళ్లిద్దరినీ పోలుస్తూ వ్యాఖ్యానాలప్పుడే శరవేగంతో వ్యాపిస్తున్నాయి. చిత్రంకన్నా దానికి సమకూర్చిన సంగీతం బాగా జనాన్ని ఆకర్షిస్తూంది. 'కుఛ్ కుఛ్ హోతా హై' తరువాత సోనీ మ్యూజిక్ వారు విడుదల చేసిన సౌండ్ ట్రాక్ ఈ చిత్రం తాళ్ళూకు కేసెట్టు. ఈ ఆల్బమ్ రికార్డులు సృష్టిస్తుందనుకుంటున్నారు. అది ఈ కొత్త జంటకు ప్రోత్సాహకరమే!

ఎం.ఏ.

సరి కాదు! మీకు చేతనయితే పైన నేను చెప్పినట్లుగా చేయండి. లేదంటే, వాళ్లు ఎంత ఇస్తే అంత తీసుకుని సంతృప్తిపడండి. 'నేను పని చెయ్యను, పనిచేసేవాడి చొక్కా పట్టుకుని వెనక్కి లాగుతాను' అనే పద్ధతి పెట్టుకుంటే అసలు బిజినెస్‌కే మోసం వస్తుంది. మీకు తెలివి స్వతహాగా లేప్పుడు కనీసం మీ అన్నయ్య తెలివితేటల పైన అయినా ఆధారపడి ఉండాలి!" చెప్పాడు ప్రభాకర్.

చక్రధారి నిశ్శబ్దంగా ఉండిపోయాడు చాలాసేపు.

"ఆడవాళ్లకు గోరంతలను కొండంతలు చేసే అలవాటు ఉంటుంది సామాన్యంగా. వాళ్లు ఊరికే ఇంట్లో కూర్చుని ఉంటే, మీకు తెలుసుగా సామెత? ఖాళీగా కూర్చునే వాడి మెదడు దయ్యాల వర్క్‌షాపులా ఉంటుందట! అందుకని కేవలం వాళ్ల మాటలమీద ఆధారపడి ఉండకుండా మీరు కూడా ఫాక్టరీలోకి వెళ్లి పని చేస్తూ ఉంటే అనుమానం దూరం చేసుకునే అవకాశం ఉంటుంది!"

ప్రభాకర్ మాటలకు వినయ నవ్వింది చిన్నగా.

"నాకు అన్నదమ్ములు లేరు కాబట్టి ఆ సమస్య లేదు!' ప్రభాకర్ ఆమె ముఖంలోకి చూస్తూ అన్నాడు.

"మొత్తం నూరు ఎకరాల పండ్ల తోటలూ మావే!" అంది వినయ నవ్వుతూ.

చక్రధారి కూడా నవ్వుతూ, "నేను మిమ్మల్ని ఎక్కడో చూశాను. ఎక్కడో గుర్తుకు రావడంలేదు. మీరు చెప్పగలరా?" అన్నాడు ప్రభాకర్‌ని చూస్తూ.

"అస్సలు గుర్తుకు రావడంలేదా? మనం అరగంటనుండీ మాట్లాడుకుంటున్నాం?" అడిగాడు ప్రభాకర్ చిరునవ్వుతో చక్రధారి ముఖంలోకి చూస్తూ.

"ఊహుఁ. గుర్తుకు రావడంలేదు!" చక్రధారి బుర్ర తడుముకుంటూ అన్నాడు.

"నేను ఛార్టెర్డ్ అకౌంటెంట్‌ని. మీ కంపెనీ లెక్కలన్నీ నేనే చూస్తాను. మీ అన్నయ్యా, నేనూ ఫ్రెండ్స్‌మి. నేను అప్పుడప్పుడూ మీ కంపెనీకి వస్తూ ఉంటాను కూడా!" చెప్పాడు ప్రభాకర్ నవ్వుతూ.

చక్రధారి పెద్దగా నవ్వేశాడు. "బాబ్బాబు... నన్ను కూడా మీ ఫ్రెండ్‌ని చేసేసుకోండి. వస్తున్న రాబడి ఎంతో తెలియడం లేదని మా ఆవిడ రోజూ నన్ను పీకి పాకం పట్టేస్తోంది. ఆ వివరాలేవో నా చెవిన కూడా పడేస్తే మా ఆవిడకు మనశ్శాంతిగా ఉంటుంది!" చక్రధారి కుర్చీలో నుండి లేచి, షేక్‌హాండ్ కోసం అన్నట్లుగా చెయ్యి ముందుకు జాపాడు.

ప్రభాకర్ కూడా లేచి అతనికి షేక్‌హాండ్ ఇస్తూ, "నాకు ఒక తమాషా అయిన అలవాటుంది. ఒక్కసారి పట్టుకున్న చేతిని నేను వదలను!" అన్నాడు.

"నేను కూడా వదలను! అయితే నేను కొంచెం అమాయకజీవాన్ని! మా ఆవిడ మీద ఆధారపడి బతుకుతున్నాను!" అన్నాడు చక్రధారి.

"అయితే మిమ్మల్ని అసలే వదలను! ఇకనుండీ మీకు తోడుగా ప్రభాకర్ ఉన్నాడు!" చెప్పాడు ప్రభాకర్ అతని చేతిని ఆప్యాయంగా నొక్కుతూ.

"మీ ఫీజు?" అడిగాడు చక్రధారి.

"కేసే లేనిదే ఫీజు దేనికి?" అన్నాడు ప్రభాకర్.

చక్రధారి వెళ్లబోతూ ఆగి, "మీరు ఏమీ అనుకోనంటే ఒక అనుమానం ఉంది, అడుగుతాను!" అన్నాడు.

"ఏమిటి?" అడిగాడు ప్రభాకర్.

"మీరు డిటెక్టివ్ కుర్చీలో ఎందుకు కూర్చున్నారు?" అడిగాడు.

"నిజానికి డిటెక్టివ్ మా నాన్నగారు. బాధ్యత నాకు అప్పజెప్పారు. మా ఆవిడ కేసు ఏమిటో తెలుసుకుని నాకు చెబితే, నేను సమస్యను పరిష్కరించేస్తాంటాను!" చెప్పాడు ప్రభాకర్.

"ఓ! ఇంకొక్క డౌట్ ఉండిపోయింది."

"ఏమిటి?" అడిగాడు ప్రభాక్.

"మీది ప్రేమ వివాహమా?" అడిగాడు చక్రధారి.

"ఏం అలా అడిగారు?" అన్నాడు ప్రభాకర్.

"ఏమీ లేదు. మీరు చాలా అందంగా ఉన్నారు. మీ ముఖంలో ఏదో గొప్ప ఆకర్షణ ఉంది!" అన్నాడు చక్రధారి చిన్నగా నవ్వుతూ.

ప్రభాకర్ కూడా నవ్వేశాడు. "అసలు మా ఆవిడ ఇలా ఆఫీసులోనే కూర్చోవడానికి కారణం అదే! మా ఆఫీసుకి మగవాళ్ల కంటే ఆడవాళ్లు ఎక్కువ వస్తున్నారని తనకు అనుమానం!"

చక్రధారి గట్టిగా నవ్వేశాడు-"మొత్తానికి మీ ఆవిడకు కూడా ఏదో ఒక అనుమానం ఉందన్నమాట!" అన్నాడు నవ్వుతూనే.

"అనుమానం భార్యలున్న భర్తలందరూ ఆఫీసుల్లో కూర్చుని ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేసుకోవాలట! అందుకే మిమ్మల్ని కూడా ఫ్యాక్టరీలో కూర్చోమని సలహా ఇచ్చారు!" వినయ అంది నవ్వుతూ.

చక్రధారి గట్టిగా నవ్వేశాడు. నవ్వుతూనే వెళ్లి తలుపు తీస్తూంటే "జాగ్రత్త! బయట చాలామంది అమ్మాయిలు కూర్చుని ఉంటారు మా ప్రభాకర్ కోసం! చూసుకుని తలుపు తీయండి!" అంది వినయ.

"ప్రభాకర్ ఖాళీగానే ఉన్నాడు, లోపలకి రమ్మని చెప్పండి వాళ్లని!" ప్రభాకర్ కూడా నవ్వుతూ అన్నాడు.

"అసలే అమాయకుణ్ని! మీ భార్యాభర్తల గొడవలో నన్ను ఇబ్బంది పెట్టకండి!" చక్రధారి భయపడుతున్నట్లుగా రెండు చేతులూ జోడించి అని, నవ్వుతూ తలుపు తీసుకుని వెళ్లిపోయాడు సంతృప్తి నిండిన మనసుతో.

■

జ్ఞానోదయమా?

ఒకప్పటి 'మస్త్ మస్త్' గర్ల్ రవీనాటాండన్ స్టూడియోల వెంట షూటింగుల కోసం తిరుగుతూ చాలా బిజీగా వుంటూంది. తక్కువ డబ్బిచ్చినా సరే, రామ్ గోపాల్ వర్మ, నితిన్ మన్మోహన్ తీస్తున్న 'శూల్' చిత్రంలో మనోజ్‌బాజ్‌పాయికి భార్యగా నటించడానికొప్పుకుంది. అందుక్కారణం అది నటనకు అవకాశమున్న పాత్ర కావటమే. పైగా ఇది లోబడ్జెట్ చిత్రంకూడా. సోదరుడు రాజీవ్‌టాండన్ తీస్తున్న 'హీనా' అనే టీవీ సీరియల్‌లో కూడా చేస్తూంది రవీన. ఇప్పుడేమంటూందో తెలుసా? "నడుమూపే డాన్సులూ, సినీనటులతో అక్రమసంబంధాలూ కావు ఇవాళ నాక్కావలసింది, నటనాసామర్థ్యం నిరూపించుకునే పాత్రలూ, గుర్తింపూను!" అని. మరే ఎన్నేళ్లకు జ్ఞానోదయమైంది రవీనా! ఆలస్యమైనా పర్లేదులే!

ఎం.ఏ.